# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం
హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

గురువారం | 04 జులై, 2024 | పేజీలు : 06


## ఎంపిటిసిలకు మంత్రి పొన్నం ప్రభాకర్ సన్మానం



**ప్రజాపక్షం/కొహెడః** సిద్దిపేట జిల్లా కొహెడ మండల కేంద్రంలో బుధవారం ఎంపీటీసీల వీడ్కోటు సమావేశానికి రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఎంపీటీసీలను సన్మానించారు.ఎంపీటీసీ, బిజెపి మండల అధ్యక్షుడు ఖమ్మం స్వరూప వేంకటేశం సిద్దిపేట జిల్లాలో కొహెడ ఉమ్మడి హుస్నాబాద్ మండలాలను కలపడం మూలన ప్రజలకు అధికారులకు జరిగే ఇబ్బందులను వివరిస్తూ, కరీంనగర్ జిల్లాలో కొహెడ హుస్నాబాద్ మండలాలను కలపాలని మంత్రికి విజ్ఞాపన పత్రం అందజేశారు. అనంతరం మంత్రి పొన్నం ప్రభాకర్‌ను ఎంపీటీసీలు సన్మానించారు.

# 17శాఖలతో ఇ-ఆఫీసు

## పారదర్శక పాలనకు ముందడుగు : రాహుల్‌రాజ్

### ఆగస్టు 15 వరకు పూర్తిస్థాయిలో ఇ-ఆఫీస్

**ప్రజాపక్షం/మెదక్ ప్రతినిధి :** కలెక్టర్ కార్యాలయంలోని ప్రతి ఫైలు ఈ ఆఫీసు ద్వారా సంబంధిత అధికారి డిజిటల్ సంతకంతో తనకు పంపించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. బుధవారం జిల్లా కలెక్టర్ చాంబర్లో కలెక్టర్ కార్యాలయంలో ఈ ఆఫీస్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పారదర్శక పాలన దిశగా ప్రభుత్వ పథకాలు ప్రజలకు సకాలంలో అందించే విధంగా చర్యలు తీసుకున్నట్టు తెలిపారు. మెదక్ కలెక్టరేట్ లో 17 శాఖలతో ఈ ఆఫీస్ ప్రారంభం చేయడం జరిగిందని అన్నారు. ఆగస్టు 15 వరకు పూర్తిస్థాయిలో ఈ ఆఫీస్ అందుబాటులో ఉంటుందన్నారు. ఇక నుంచి ప్రతి ఫైలు మాన్యువల్ గా స్వీకరించడం జరగదని ఈ ఆఫీస్ ద్వారా రావాలని అన్నారు. ఈ ఆఫీసులో సంబంధిత శాఖల అధికారుల డిజిటల్ సంతకంతోపాటు జిల్లా కలెక్టర్ గారి సంతకం ఉంటుందని క్షణాల వ్యవధిలో పరిష్కరించడం జరుగుతుందని చెప్పారు. ప్రతి శాఖకు సంబంధించిన ఫైల్స్ ఈ ఆఫీసులో స్కాన్ చేసి భద్రపరచడమే కాకుండా వారి వారి శాఖలకు సంబంధించిన సమగ్ర సమాచారాన్ని ఈ ఆఫీసులో పొందుపరచడం జరుగుతుందని ఏ అధికారి ట్రాన్స్ఫర్ అయినా కూడా వచ్చే కొత్త అధికారికి వారి శాఖకు సంబంధించిన ఫైల్స్ ఈ ఆఫీసులో చూసుకొని పరిపాలన సులభతరం అవుతుందని చెప్పారు. ఈ ఆఫీస్ విధానంపై పలు మార్లు వివిధ శాఖల సిబ్బందికి శిక్షణ ఇవ్వడం జరిగిందని మరల ఒకసారి అందరికీ శిక్షణ ఇస్తున్నామని చెప్పారు. రెవిన్యూ వ్యవసాయ విభాగం, బీసీ వెల్ఫేర్ ఎస్సీ, వెల్ఫేర్ సిపిఓ, సివిల్ సప్లై, ఎడ్యుకేషన్, మత్య శాఖ, ఉద్యానవన సెరికల్చర్, మెడికల్ మైనార్టీ, పంచాయతీరాజ్ డిఆర్డిఓ, స్త్రీ శిశు సంక్షేమం, జిఎం ఇండస్ట్రీస్, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ భాగం, ఫారెస్ట్ వెటర్నరీ సంబంధించిన శాఖలకు సంబంధించిన ఈ ఆఫీస్ ప్రారంభించబడిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఈ డిస్టిక్ మేనేజర్ సందీప్, సంబంధిత అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



## విరమణ పదవికి కానీ ప్రజాసేవకు కాదు



**ప్రజాపక్షం/సిద్దిపేట ప్రతినిధి :** పదవికీ విరమణ కానీ ప్రజాసేవకు కాదని మాజీ మంత్రి , సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు అన్నారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలో సిద్దిపేట అర్బన్, రూరల్, నారాయణ రావు పేట, నంగునూర్ మండల జడ్పీటీసీ, ఎంపీటీసీల సన్మాన కార్యక్రమంలో ఎమ్మెల్యే హరీష్‌రావు పాల్గొని మాట్లాడారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో 24గంటల కరెంట్, కాలంతో పని లేకుండా కాళేశ్వరం నీళ్లు వస్తాయనే భరోసాతో రైతుల్లో ఉండేదని, కాంగ్రెస్ హయంలో నిత్యం కరెంట్ కష్టాలు..కాలిపోతున్న మోటార్లు, ఇన్ వైటర్ల కాలం వచ్చిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో పరిపాలన మొద్దు నిద్రలో ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటివరకు గ్రామ పంచాయతీలకు ఒక రూపాయి నిధులు కూడా మంజూరు చేయలేదన్నారు. తక్కువ నెలల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వంపై వ్యతిరేకత వచ్చిందని, కాంగ్రెస్ పార్టీని ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు. వచ్చేదీ బిఆర్ఎస్ ప్రభుత్వమే అని పేర్కొన్నారు. కాంగ్రెస్ కు ఓటు వేసిన పాపాన ఆత్మహత్య శరణ్యం అనే దుస్థితిలో రైతులు ఉన్నారన్నారు. సెల్ఫీ వీడియో తీసుకుంటూ ప్రభాకర్ అనే రైతు ఆత్మహత్య చేసుకోవడం బాధకరమన్నారు. వరి నాట్లు వేస్తున్న రైతులకు రైతు భరోసా డబ్బులు రాలేదని మండిపడ్డారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టి కళ్యాణ లక్ష్మి, కేసీఆర్ కిట్ న్యూట్రిషన్ కిట్ బంధు పెట్టారన్నారు. సర్కార్ దవాఖనలో మందులు సరఫరా లేదని కాంగ్రెస్ పార్టీ పాలనలపై మండిపడ్డారు. ప్రతి ఒక్కరూ ప్రజలలో ఉండి సేవ చేస్తే మళ్లీ గెలిచి ఉన్నత పదవులు పొందే అవకాశం ఉందన్నారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ నాయకులు తదితరులు ఉన్నారు.

## అర్హులకే సంక్షేమ ఫలాలు : శ్రీధర్‌బాబు



**ప్రజాపక్షం/మహాదేవపూర్:** అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందాలని రాష్ట్ర ఐటిపరిశ్రమల శాఖా మాంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. బుధవారం మండలకేంద్రంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఏకరూపా దుస్తులను పంపిణీ చేసారు. గ్రామపంచాయితీ భవన నిర్మాణానికి 20 లక్షలతో నిర్మించనున్న భవన నిర్మాణ పనులకు,జాతీయ రహదారి నుండి కుదురు పల్లి వరకు 20 లక్షలతో సిసి రోడ్డు,40 లక్షలతో శివాజీ చౌక్ నుండి హనుమాన్ గుడి వరకు నిర్మించనున్న పనులకుశంకుస్థాపన చేసారు. రూ.3.50 లక్షలతో నిర్మించిన దుద్దిళ్ల శ్రీపాదరావు సమీకృత మండల కార్యాలయాలసముదాయ భవనాన్నిప్రారంభించారు. శ్రీపాదరావు స్మారకస్థూపాన్నిఆవిష్కరించారు.

## సీజనల్ వ్యాధులపై అప్రమత్తం

**ప్రజాపక్షం/సంగెం :** సీజనల్ వ్యాధుల పట్ల అందరూ అప్రమత్తంగా ఉండాలని డీఎంహెచ్ఓ డాక్టర్ వెంకటరమణ అన్నారు. బుధవారం సంగెం మండలం గవిచర్ల, నెక్కొండ, తోపనపల్లి, పెద్దకొర్పోలు, చెన్నారావుపేటలో విస్తృతంగా పర్యటించి వైద్య ఆరోగ్య శాఖ ప్రజలకు అందించాల్సిన సేవల గురించి తెలిపారు. వర్షకాలంలో సాధారణంగా అంటువ్యాధులు, మలేరియా, ఫైలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా, రక్త విరోచనాలు, నీళ్ల విరోచనలు, హెపటైసిస్ బీ తదితర వ్యాధులు వ్యాపించే ప్రమాదం ఉన్నందున ఇంటింటి సర్వే చేసి జ్వర బాధితులను ముందుగానే గుర్తించి వ్యాధులు నిర్ధారించి తగిన చికిత్స



అందించాలన్నారు. గర్భిణీలకు అందించాల్సిన సేవలను క్రమం తప్పకుండా అందించాలన్నారు. 30 ఏళ్లు పైబడిన వారందరికీ నిర్ధారణ పరీక్షలు చేసి వారికి హైపర్ టెన్షన్, మధుమేహం, క్యాన్సర్, మెదడుకు సంబంధించిన రోగాలు ఉన్నా చికిత్స అందించాలన్నారు.

## రైతు రుణమాఫీపై సమావేశం

**ప్రజాపక్షం/పర్వతగిరి:** వర్ధన్నపేట పట్టణ కేంద్రంలోని పీఏసీఎస్ కార్యాలయంలో రైతుల అత్యవసర సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సమావేశం ఛైర్మన్ రాజేష్ ఖన్నా ఆధ్వర్యంలో చేపట్టగా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టెస్కాబ్ ఛైర్మన్ మార్నేని రవీందర్‌రావు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ బ్యాంకు నుంచి రైతు రుణమాఫీ విషయమై చర్చించారు. ఈ కార్యక్రమలో పట్టణ పరిధిలోని పలువురు ప్రజాప్రతినిదులు, అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పెద్దమ్మతల్లి బోనాలు



**ప్రజాపక్షం / నల్లబెల్లి :** ముదిరాజ్ కులస్తుల ఆరాధ్య దైవమైన పెద్దమ్మ తల్లి బోనాల పండుగ వేడుక మండల కేంద్రమైన నల్లబెల్లిలో కుల సంఘం అధ్యక్షులు పాండువుల రాంబాబు అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బుధవారం వరంగల్ జిల్లా నల్లబెల్లి మండల కేంద్రంలో ప్రతి ఏటా ముదిరాజ్ కులస్తులందరు ఏకమై మా కుల ఆరాధ్యదైవమైన పెద్దమ్మ తల్లి బోనాలు చేయడం తరతరాల ఆనావాయితీగా వస్తుందని కులసంఘం పెద్ద మనిషి రాంబాబు తెలిపారు . ఈ కార్యక్రమంలో కుల సంఘం పెద్ద మనుషులు దామ సాంబయ్య, రవి శ్రీనివాస్, ప్రవీణ్, చంద్రమోహన్, మహేంధర్ తదితరులు పాల్గొన్నారు .

## బాధిత కుటుంబానికి బియ్యం పంపిణీ



**ప్రజాపక్షం/తొర్రూరు:** మహబాదు జిల్లా తొర్రూరు మున్సిపల్ పట్టణంలోని 6వ వార్డుకు చెందిన మంగలపల్లి బూడిద శ్రీను ఇటీవల మృతి చెందగా, ఆయన కుటుంబానికి తొర్రూరు జెడ్పిటీసీ మంగలపల్లి శ్రీనివాస్ 50 కిలోల బియ్యాన్ని పంపిణి చేశారు. ఈసందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ పట్టణంలో బూడిద శ్రీను మంచి వ్యక్తిగా అందరికి సుపరిచితుడని, ఆయన మృతి కుటుంబానికి తీరనిలోటన్నారు. ఈకార్యక్రమంలో రాయిశెట్టి వెంకన్న, రాయిశెట్టి ఉపేందర్, సోమయ్య, వెంకటక్రిష్ణ, యాకయ్య, పల్ల వెంకన్న, బాలాజీ, యాకేందర్, తదితరులు పాల్గొన్నారు.

## పదవి ఉన్నా.. లేకపోయినా.. నిత్యం ప్రజలతోనే

### ఎమ్మెల్యే సునీత రెడ్డి



**ప్రజాపక్షం/కొల్చారం:** కొల్చారం మండల కేంద్రంలో మంజుల కాశీనాథ్ జెడ్పిటిసి మేఘమాల సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో ఎంపీటీసీల ఆత్మీయ వీడ్కోల సమావేశం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి మాట్లాడుతూ రాజకీయాలు నేడు ప్రజాస్వామ్యానికి విరుద్ధంగా కొనసాగుతున్నాయని రిజర్వేషన్ ఈ విధముగానే కలిసి వచ్చి రాబోవు రోజుల్లో ఉన్నత పదవులు చేపట్టి ప్రజాక్షేత్రంలో ముందుకు వెళ్లాలని అన్నారు. అధికారం లేదని ఊరుకోకూడదని ప్రజా సమస్యలను నిరంతరం తెలుసుకొని వారి సమస్యలను పరిష్కరించాలని ముందుండాలని అన్నారు. కెసిఆర్ చొరవ వల్ల మహిళలకు 15 రిజర్వేషన్ తో అత్యధిక సంఖ్యలో మహిళా సభ్యులు చట్టసభలో ఉన్నతమైన పదవుల్లో ఉన్నారని అన్నారు. అనంతరం ఎంపీపీ మంజుల కాశీనాథ్ మాట్లాడుతూ ఎంపిటిసిల, ప్రజల, అధికారులు సహకారంతో ఐదు సంవత్సరాల కాలం పూర్తి చేశామని మా మామ అనేక సంవత్సరాలుగా రాజకీయ నేపథ్యం కలిగిన వ్యక్తి అని అందువల్లనే ఎనగండ్ల గ్రామంలో ప్రజల సహకారంతో ఎంపీటీసీ గా పోటీ చేసి విజయం సాధించడం జరిగిందని మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి సహకారంతో మండల ఎంపీపీగా అయినానని ఐదు సంవత్సరాల కాలంలో చివరగా నూతన ఎంపీడీవో కార్యాలయం ప్రారంభం కావడం అందులోనే ఆత్మీయ వీడ్కోలు సమావేశం జరగడం ఆనందంగా ఉందని అన్నారు. అనంతరం జడ్పిటిసి మాట్లాడుతూ, ప్రస్తుత ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి కృషి వల్ల సర్పంచ్ గా గెలిచిన ఆరు నెలల్లోని జడ్పిటిసిగా విజయం సాధించడం జరిగిందని ఐదు సంవత్సరాల కాలంలో వచ్చిన నిధుల్లో 16 గ్రామాలకు ఖర్చు చేయడం జరిగింది అన్నారు. రాబోవు రోజుల్లో ఉన్నతమైన పదవుల్లో కొనసాగుతామని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ అల్లు మల్లారెడ్డి ఎంపీటీసీలు ఉదయ వేమారెడ్డి, అరుణ కృష్ణ గౌడ్, ఆరట్ల ఎల్లయ్య, మాధవి రాజాగౌడ్, లలితా రామచందర్, మమతా యాదగిరి,భాగ్యలక్ష్మి సిద్ధిరాములు, కోఆప్షన్ సభ్యులు దూదేకుల మౌలానా సాబ్, బిఆర్ఎస్ యువత అధ్యక్షులు సంతోష్ రావు, సొసైటీ వైస్ చైర్మన్ మల్లేశం, డీసీఎంఎస్ మాజీ వైస్ చైర్మన్ ఇంద్రసేనారెడ్డి, డిప్యూటీ ఎమ్మార్వో నాగవర్ధన్, ఉప సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు వినోద్ నాయక్ ఏపీఓ మహిపాల్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు, మాజీ సర్పంచులు ఉమా రాజా గౌడ్, గోదావరి, సందీప్ ప్రియదర్శిని , మాజీ సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు కొమ్ముల యాద గౌడ్, యూత్‌ఐకాన్ రవితేజరెడ్డి,సోమనర్సింలు ఉన్నారు.

## ఎంపిపి, ఎంపిటిసిలకు ఘనంగా సన్మానం



**ప్రజాపక్షం/నిజాంపేట్:** నిజాంపేట మండల కేంద్రంలో మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి రాజిరెడ్డి ఆధ్వర్యంలో ఎంపీపీ ఎంపీటీసీల ఆత్మీయ వీడ్కోల సమావేశం మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ సిద్దరాములు మాట్లాడుతూ రాజకీయాలు నేడు ప్రజాస్వామ్యానికి విరుద్ధంగా కొనసాగుతున్నాయని రిజర్వేషన్ ఈ విధముగానే కలిసి వచ్చి రాబోవు రోజుల్లో ఉన్నత పదవులు చేపట్టి ప్రజాక్షేత్రంలో ముందుకు వెళ్లాలని అన్నారు. అధికారం లేదని ఊరుకోకూడదని ప్రజా సమస్యలను నిరంతరం తెలుసుకొని వారి సమస్యలను పరిష్కరించాలని ముందుండాలని అన్నారు. మండల పరిధిలో 14 గ్రామ పంచాయతీల గాను కార్యదర్శులు మండల అధికారుల సమన్వయంతో అభివృద్ధికి తోడ్పడ్డామని అన్నారు. ఎంపిటిసిల, ప్రజల, అధికారులు సహకారంతో ఐదు సంవత్సరాల కాలం పూర్తి చేసుకొని ఆత్మీయ వీడ్కోలు సమావేశం జరగడం ఆనందంగా ఉందని అన్నారు. ఐదు సంవత్సరాల కాలంలో వచ్చిన నిధుల్లో 14 గ్రామాలకు ఖర్చు చేయడం జరిగింది అన్నారు. రాబోవు రోజుల్లో ఉన్నతమైన పదవుల్లో కొనసాగుతామని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఇందిరా కొండల్ రెడ్డి, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు బాల్ రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు ఎండి గౌస్,ఎంపీటీసీ లహరి కృష్ణారెడ్డి, భాగ్యమ్మ సిద్ధరాములు, లలిత రవి, రాజురెడ్డి, సురేష్, ఏఈ పిఆర్ శరత్, ఆర్డబ్ల్యూఎస్ బిక్షపతి, ఆయా గ్రామాల కార్యదర్శిలు, వివిధ హోదాలో ఉన్న అధికారులు ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## సేవ చేయడంలో ఆనందంగా ఉంది



**ప్రజాపక్షం / నల్లబెల్లి :** ప్రజల చేత ఎన్నుకోబడి అందబాటులో ఉండి ఐదెండ్లు ప్రజలకు సేవ చేయడం పట్ల ఆనందంగా ఉన్నదని వరంగల్ జిల్లా నల్లబెల్లి ఎంపిపి ఊడుగుల సునిత ప్రవీణ్‌గౌడ్ అన్నారు . బుధవారం మండల కేంద్రంలోని మండల పరిషత్తు కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఎంపిటిసిల ఆత్మీయ విడ్కోలు సమావేశంలో పాల్గొని మాట్లాడారు . ఈ సందర్బంగా ఎంపిపి ఊడుగుల సునితప్రవీణ్‌గౌడ్ మాట్లాడుతూ నాటి బిఆర్ఎస్ ప్రభుత్వంలో గ్రామాలను అభివృద్ధి చేయడంతో పాటు ప్రజా సంక్షేమ పథకాల అమలు చేయటలో ఎంపిటిసిలు క్రీయశీలకంగా పని చేశారని చెప్పారు . మండలంలోని ప్రతి గ్రామ పంచాయితి పరిధిలోని అధికారుల సమన్వయంతో పని ప్రజలకు అందుబాటులో ఉండి పని చేసి ప్రజలకు సేవలు చేయడంతో ఎంతో ఆనందంగా ఉన్నదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి గోవిందరాజన్, ఎంపిడిఓ జి.నరసింహమూర్తి , ఎంపిఓ కూచన ప్రకాష్ , వైస్ ఎంపిపి గందె శ్రీలతశ్రీనివాస్‌గుప్త ,మండల వ్యవసాయాధికారి ఆర్.పరమేశ్వర్ , ఈజిఎస్ ఎపిఓ వెంకటనారాయణ ,పంచాయితి కార్యదర్శులు ధర్మేంధర్ ,పద్మనాభస్వామి ,ఎంపిటిసిలు బొల్ల శ్రీలతరమేష్ ,ఓదెల విజయ రవి ,లక్ష్మి సామ్య ,రవింధర్ ,జయరావు ,సుష్మ, నాయకులు, స్థానికులు తదితరులు పాల్గోన్నారు .

## పదవీ విరమణ జీవితంలో ఒక భాగం



**ప్రజాపక్షం/తరిగొప్పుల:** మండల కేంద్రంలో జిలా ప్రజాపరిషత్ సెకండరీ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా పనిచేసి పదవి విరమణ పొందిన వాన్‌కారు రాంచందర్‌ను ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతితిగా మండల విద్యాశాఖ అధికారి రాము పాల్గొని మాట్లాడుతూ సామాజిక చైతన్యం బోధన ద్వారా మాత్రమే తెలుస్తుందని ఉపాధ్యాయునిగా రాంచందర్ చేసిన నిర్విరామ కృషి వారి వద్ద నేర్చుకున్న విద్యార్థులు ఉన్నత స్థానంలో ఉండడమే అందుకు ప్రత్యక్ష ఉదాహరణ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎంలు, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కాళేశ్వరం హుండీ లెక్కింపు

### ఆలయ ఆదాయం రూ. 21.44 లక్షలు



**ప్రజాపక్షం/కాళేశ్వరం:** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన కాళేశ్వరంలోని కాళేశ్వర ముక్తేశ్వర స్వామి ఆలయంలో బుధవారం దేవాదాయ, ధర్మాదాయ పరిశీలకులు ప్రసాద్ ఆధ్వర్యంలో దేవస్థానం హుండీ లెక్కింపు నిర్వహించారు. దేవస్థానం ప్రధానాలయంతో పాటు అనుబంధ ఆలయాలలో భక్తులు దేవతామూర్తులకు కానుకల రూపంలో సమర్పించిన 3 నెలల 7 రోజులకు గాను రూ.21,44,464 లక్షల హుండీ ఆదాయం సమకూరినట్లు ఆలయ ఈఓ మారుతి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ రేవెల్లి మమత, ఆలయ సూపరింటెండెంట్ శ్రీనివాస్, యూనియన్ బ్యాంక్ మరియు దేవస్థానం సిబ్బంది, విపీఓ కనుకయ్య, కరీంనగర్ కు చెందిన శ్రీ వెంకట అన్నమాచార్య సేవా ట్రస్ట్, కామారెడ్డికి చెందిన శ్రీ రాజరాజేశ్వర సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలకు వాటర్ కూలర్ బహుకరణ



**ప్రజాపక్షం/తొర్రూరు :** విద్యాబుద్దులు నేర్చుకున్న పాఠశాలకు తమ వంతు సహకారాన్ని అందించాలన్న సంకల్పంతో పూర్వ విద్యార్థులు తొర్రూరు పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు వాటర్ కూలర్‌ను బహుకరించారు. వివరాలలోకి వెళితే తొర్రూరు ప్రభుత్వ పాఠశాలలో 1989/90 సంవత్సరంలో పదవ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు తాము చదువుకున్న పాఠశాలలో ప్రస్తుతం చదువుకుంటున్న విద్యార్థులకు తమ వంతు సహకారంగా వాటర్ కూలర్‌ను బహుకరించారు. ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకునే ప్రయత్నంలో భాగంగా పూర్వ విద్యార్థులు సమిష్టిగా పాఠశాల పిల్లలకు ఉపయోగపడే విధంగా వారికి స్వచ్ఛమైన తాగు నీటిని అందించాలనే సంకల్పంతో రూ. 50వేల విలువ చేసే కూలర్‌తో పాటు, క్రీడా సామాగ్రిని అందించి తమ ఔదార్యాన్ని చాటుకున్నారు. ఈసందర్భంగా పాఠశాల హెచ్ఎం లక్ష్మినారాయణ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణలో భాగంగా ఇలాంటి కార్యక్రమాలను గ్రామస్తులు, పూర్వ విద్యార్థులు ముందుకు రావాలన్నారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు బైరి శ్రీనివాస్, వజినేపల్లి శ్రీనివాస్, రూపిరెడ్డి క్రిష్ణారెడ్డి, కుర్ర శ్రీనివాస్, సీడబ్ల్యుసీ చైర్ పర్సన్ డాక్టర్ నాగవాణి, వజినేపల్లి అనిల్ కుమార్, రావుల యాదగిరి, మారిపల్లి రాజు, బిక్షపతి, వెంకటరమణ, వెంకటాచారి, తదితరులు పాల్గొన్నారు.

## డిగ్రీ కళాశాలలో అడ్మిషన్లకు దరఖాస్తు చేసుకోవాలి

**ప్రజాపక్షం/తొర్రూరు రూరల్ :** మహాత్మా జ్యోతిబా పూలే వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల డిగ్రీ కళాశాలలో ఈవిద్యా సంవత్సరం ప్రథమ సంవత్సరానికి అడ్మిషన్‌ల కోసం దరఖాస్తులు చేసుకోవాలని ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ. హరిప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈసందర్బంగా హరిప్రసాద్ మాట్లాడుతూ తొర్రూరు మండలంలోని నాంచారి మడూరు సమీపంలోని పాత నవోదయ పాఠశాల ఆవరణంలో ఉన్న మహాత్మ జ్యోతిబా పూలే డిగ్రీ కళాశాలలో 202425 సంవత్సరానికి గాను ఖాళీగా ఉన్న ప్రథమ సంవత్సరం సీట్లను భర్తీ చేయనున్నట్లు తెలిపారు. ఆసక్తి గల విద్యార్థులు ఈనెల 8లోపు దరఖాస్తు చేసుకోవాలని ఆయన కోరారు. పూర్తి సమాచారం కోసం 9989418015, 9652813441 నెంబర్లను సంప్రదించాలని తెలిపారు.ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## బిసి ప్రజా సంఘం నియోజకవర్గ యూత్ అధ్యక్షునిగా రామకృష్ణ

**ప్రజాపక్షం/హసన్‌పర్తి:** తెలంగాణ బీసీ ప్రజా సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశం హసన్ పర్తి మండలంలో జరిగింది. ఈ సమావేశానికి తెలంగాణ బీసీ ప్రజా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నాయిని భరత్ హాజరై మాట్లాడారు. రాబోయే రోజుల్లో బీసీ ప్రజా సంఘం అభివృద్ధికి ప్రతీ ఒక్కరూ కృషి చేయాలన్నారు. అనంతరం వర్ధన్నపేట నియోజకవర్గ యూత్ అధ్యక్షునిగా హసన్‌పర్తి మండలంలోని బైరాన్‌పల్లి గ్రామానికి చెందిన సంగనబోయిన రామకృష్ణను ప్రకటించి నియామకపత్రాన్ని అందచేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బీసీ ప్రజా సంఘం నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు రామకృష్ణ మాట్లాడుతూ.. నా నియామకానికి సహకరించిన రాష్ట్ర అధ్యక్షులకు ఉమ్మడి వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులకు నియోజకవర్గ బీసీ సంఘం నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో ఉమ్మడి వరంగల్ జిల్లా యూత్ అధ్యక్షుడు ఆవునూరి సతీష్, జిల్లా, రాష్ట్ర నియోజకవర్గ నాయకులు పాల్గొన్నారు.

## సిపిని కలిసిన ఇన్‌స్పెక్టర్లు



**ప్రజాపక్షం/వరంగల్ టౌన్ :** మహిళా పోలీస్ స్టేషన్ 2, వరంగల్ ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ ఇన్‌స్పెక్టర్లుగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన సువర్ణ, రామకృష్ణ బుధవారం వరంగల్ పోలీసు కమిషనర్ అంబర్ కిషోర్ ఝూను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందచేశారు. నిజాయితీగా విధులు నిర్వహిస్తూ ప్రజలకు సేవలందించాలని సీపీ నూతన ఇన్‌స్పెక్టర్లకు తెలిపారు.

## పార్టీలకు అతీతంగా సేవచేస్తేనే నాయకులు



**ప్రజాపక్షం/బచ్చన్నపేట:** ప్రజాక్షేత్రంలో ప్రజలకు సేవ చేసే భాగ్యం రావడం అదృష్టమని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. ఎంపిటీసీల పదవికాలం ముగియడంతో బుధవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ బావండ్ల నాగజ్యోతి కృష్ణంరాజు వివిధ గ్రామాల ఎంపిటీసీలకు, ఎంపీడీవో రఘురామకృష్ణ ఆధ్వర్యంలో ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది పూలమాల, శాలువాలతో ఘనంగా సన్మానించి జ్ఞాపికలు అందజేశారు. ప్రజాక్షేత్రంలో ప్రజలకు సేవ చేసే అదృష్టం కల్పించడం, గ్రామాల అభివృద్ధికి తోడ్పాటు అందించడంలో అధికారుల సహకారం మరువలేనిదని ఎంపీపీ, జెడ్పీటీసీ, పలువురు ఎంపీటీసీలు అన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేస్తే గ్రామాల అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా జెడ్పీ చైర్‌పర్సన్ గిరబోయిన భాగ్యలక్ష్మి , తహశిల్దార్ విశాలాక్షి, ఎంపీడీవో రఘురామకృష్ణ, పీఏసీఎస్ చైర్మన్ పులిగిల్ల పూర్ణచందర్, ఎంపిటీసీలు, మాజీ సర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

# దళితుల భూములు దళితులకే ఇవ్వండి

**ప్రజాపక్షం / వేలేరు :** పూర్వకాలంలో ఉన్న సర్వేనెంబర్ల ఆధారంగానే పట్టాభూములను గతంలోనే పద్మశాలీలు దళితులకు దానమిచ్చారు ప్రస్తుతంకాలంలో నూతనంగా పట్టాలైన భూములు ఒకదగ్గర సర్వేనెంబర్లు మరోచోట భూములు ఉన్నాయి భూములను సర్వే చేసి తారుమారైన సర్వేనెంబర్ల భూములను సరిచేసి దళితులకు ఇవ్వండి మహాప్రభోఅని భూభాధితుడు కూరపాటి రమేష్ అధికారులను వేడుకుంటున్నాడు.బుధవారం వేలేరు మండలంలోని శాలపల్లి గ్రామానికి చెందిన కూరపాటి రమేష్ తననివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు,శాలపల్లి గ్రామంలోని దళితులకు గతంలో పద్మశాలీలు పట్టాభూములను దానమిచ్చిన భూములను శాలపల్లి గ్రామంలో కొంతమంది మాజీలతో కలిసి భూసెటిల్‌మెంట్ దందాల నిర్వాహకులు అక్రమంగా ఆక్రమించుకుని భౌతికదాడులకు పాల్పడుతూ గ్రామంలోని కుంటలు,బోడులు,రోడ్లులు,కబ్జాలకు కాదేది అనర్హమంటూ పేదల భూముల సర్వే నెంబర్లతో బినామీలకు పట్టాలు చేయించి గతంలో పద్మశాలీలు దళితులకు దానమిచ్చిన పట్టా భూములను అసైన్డ్ భూములుగా చిత్రీకరించి కొత్త టిఫన్ కొలతలు బినామి పేర్లతో రికార్డులను సృష్టించి పేదలకు దానమిచ్చిన భూములను అసైన్డ్ భూములకు కలిపేస్తూ రికార్డులు మార్పులు చేస్తూ అక్రమాలకు పాల్పడిన ముఠామాఫియాపై కఠిన చర్యలుతీసుకుని ఖాస్తులో ఉండబడిన ధళితుల భూములను సర్వే చేయించి తారుమారైన సర్వే నెంబర్ల భూములను సరిచేసి ధళితులకే ఇవ్వండి మహాప్రభో అని కూరపాటి రమేష్ అధికారులను కోరుతున్నారు .

# ప్రజాసేవ అదృష్టంగా భావించాలి

### పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి



**ప్రజాపక్షం/సంగెం/గీసుకొండ :** ప్రజా సేవ చేయడమంటే అదృష్టంగా భావించి ప్రజల కొరకు నిరంతరం పనిచేయాలనే తపన ఉండాలని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని ఆశాలపల్లి గ్రామ సమీపంలోని ఓ ఫంక్షన్ హాలులో నిర్వహించిన ఎంపీపీ, ఆయా గ్రామాల ఎంపీటీసీల పదవీ విరమణ సందర్భంగా ఏర్పాటుచేసిన ఆత్మీయ వీడ్కోలు సన్మాన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి హాజరై మాట్లాడుతూ.. గడిచిన ఐదేళ్లలో ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరించడంతోపాటు ప్రజలకు సేవలు అందించారని కొనియాడారు. అనంతరం ఎంపీపీ కళావతి, జడ్పీటీసీ సుదర్శన్‌రెడ్డి, ఎంపిటీసీ సభ్యులను ఎమ్మెల్యేతో పాటు అధికారులు, ప్రజాప్రతినిధులు శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దారు రాజ్‌కుమార్, ఎంపీడీఓ రవీందర్, ఏఓ యాకయ్య, పీఆర్ ఏఈ రమేష్, డాక్టర్ ఉదయ్‌రాజు, ఎక్సైజ్ ఎస్సై మల్లేశం, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు మాధవరెడ్డి, మెట్టుపల్లి రమేష్, ఆగపాటి రాజుతోపాటు పలువురు ప్రజాప్రతినిధులు, వివిధ శాఖ అధికారులు పాల్గొన్నారు.

**గీసుకొండలో...**

పదవులు నాయకులకు వన్నె తెచ్చే విధంగా కాకుండా, పదవికే ప్రజాప్రతినిధులు పేరు తీసుకొచ్చే విధంగా వ్యవహరించాలని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి అన్నారు. ఎంపీపీ, జడ్పీటీసీ, ఎంపీటీసీలకు నిర్వహించిన ఆత్మీయ సన్మాన సమావేశాన్ని గీసుకొండ ఎంపీడీఓ కార్యాలయంలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి మాట్లాడుతూ.. ఎంపీపీ భీమగాని సౌజన్య తన పదవీ కాలంలో ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొన్నారని అయినా ఆమె పార్టీకి వెన్నంటి ఉండి కార్యకర్తలను కష్టకాలంలో కాపాడారన్నారు. రాజకీయాల్లో ఉన్న వ్యక్తులు రౌడీయిజంతో ఎక్కువ రోజులు రాజకీయాలు చేయలేరన్నారు. దూరదృష్టి, ప్రజలకు మేలు చేసే సేవా గుణం కలిగి ఉండాలన్నారు. మండలంలోని పలువురు నాయకులు, కార్యకర్తలు, అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, ఎంపీపీ, జడ్పీటీసీ, ఎంపీటీసీలను సన్మానించారు. జడ్పీటీసీ పోలీసు ధర్మారావు, తహసీల్దారు రియాజుద్దీన్, వైస్ ఎంపీపీ రడం శ్రావ్య భరత్, నియోజకవర్గ అధికార ప్రతినిధి చాడ కొమురారెడ్డి, జిల్లా నాయకులు వీరగోని రాజ్‌కుమార్, రడం భరత్, తదితరులు పాల్గొన్నారు.

**దామెరలో..**

మండల ఎంపీటీసీల పదవీ కాలం ముగిసిన సందర్భంగా బుధవారం మండల కేంద్రలో ఎంపిటీసీల ఆత్మీయ వీడ్కోలు సమావేశం ఎంపీడీఓ గుమ్మడి కల్పన అధ్యక్షతన ఏర్పాటుచేశారు. ఎంపిటీసీలు మాట్లాడుతూ.. మండలాభివృద్ధికి తమ వంతు కృషి చేసినట్లు తెలిపారు. ఎంపీఓ రంగాచారి, ఏపీఓ శారద, సీనియర్ అసిస్టెంటు విష్ణు, జూనియర్ అసిస్టెంట్లు భీన్మ, రాజు, మోహన్, సతీష్, శ్రీనివాస్, ఈసీ రాజేష్, పంచాయతీ కార్యదర్శులు, టీఏలు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## ఫోటోగ్రాఫర్ నూతన అధ్యక్షునిగా రాపోలు రాము

**ప్రజాపక్షం/పాలకుర్తి:** పాలకుర్తి మండల ఫోటోగ్రాఫర్స్ నూతన అధ్యక్షునిగా రాపోలు రాముని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల కేంద్రంలో పాలకుర్తి మండల ఫోటోగ్రాఫర్స్ ఆధ్వర్యంలో బస్టాండ్‌లో ఫోటోగ్రాఫర్స్ సమావేశం ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పట్టూరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది. గౌరవ అధ్యక్షునిగా ఎడవెల్లి వెంకటేశ్వర్లు, అధ్యక్షునిగా రాపోలు రాము, ప్రధాన కార్యదర్శిగా గజ్జి రాజు, ఉపాధ్యక్షునిగా గుడికందుల నరేష్, సహాయ కార్యదర్శిగా చినబోయిన అశోక్, కోశాధికారిగాచిలుమల బాబు,కార్యవర్గ సభ్యులుగా రమణ, సుధాకర్ స్వామి, అశోక్, సోమన్న, మధులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆసంఘం జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాస్ తెలిపారు. రాపోలు లక్ష్మణ్, జీడి సంజయ్, బొమ్మగాని ప్రదీఫ్, వర్ధమాన శ్రీనివాస్, మహేష్, సంతోష్, మహేందర్, సురేష్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

## ఉద్యోగులకు పదవీ విరమణ నిరంతర ప్రక్రియ



**ప్రజాపక్షం/లింగాలఘణపురం:** ప్రభుత్వ ఉద్యోగులకు, ప్రజా ప్రతినిధులకు నిరంతర ప్రక్రియలాగా పదవి విరమణ సాగుతుందని ఎంపీడీవో జెలేందర్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపీటీసీలకు పదవి విరమణ కార్యక్రమాన్ని అధికారులు నిర్వహించారు. అనంతరం ఎంపీటీసీలను శాలువాలతో సన్మానించి వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమానికి ఎంపీపీ చిట్ల జయశ్రీ ఉపేందర్‌రెడ్డి పాల్గొని మాట్లాడుతూ ఎంపీటీసీలు గ్రామ సమస్యలపై ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొని గ్రామాలను తీర్చిదిద్దారన్నారు. పదవి విరమణ ప్రజాప్రతినిధులకు, అధికారులకు తప్పదన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ కేఆర్ లత, సూపరిండెంట్ సీతారాం నాయుడు, ఎంపీవో మల్లిఖార్జున్, కంప్యూటర్ ఆపరేటర్ తిరుమల్, గ్రామ పంచాయితి కార్యదర్శులు ప్రవీణ్‌కుమార్, సీతారాం నాయక్, శ్రీనివాస్‌రెడ్డి, ప్రవీణ్, శంకర్, ఉపేందర్, వీరస్వామి, శ్రీకాంత్, మహేందర్, మల్లేష్,క్రాంతి, తదితరులు పాల్గొన్నారు.

## పేద విద్యార్థికి ఆర్థికసాయం

**ప్రజాపక్షం/పరకాల:** వాట్సప్ మెసేజ్ చూసి స్పందించిన పరకాల ఏసీపీ ఏదుల కిషోర్‌కుమార్ తన దాతృత్వాన్ని చాటుకున్నారు. నిరుపేద కుటుంబానికి చెందిన విద్యార్థికి రూ. 15 వేలు ఆర్థిక సాయం అందచేశారు. వివరాల్లోకి వెళితే.. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని జనగామ జిల్లా కొడకండ్ల మండల కేంద్రానికి చెందిన కొలిపాక మన్విత్ పేదరికంలో ఉండి ఉన్నత విద్యను ఒక ప్రయివేటు కళాశాలలో విద్యను అభ్యసించడం జరుగుతుంది. ఈ క్రమంలోనే కళాశాలకు ఫీజు చెల్లించలేని పరిస్థితుల్లో కొట్టుమిట్టాడుతుంటే ఈ విషయాన్ని వాట్సప్ మెసేజ్ ద్వారా ఓ గ్రూపులో మెసేజ్ పంపించారు. ఈ మెసేజ్ ఆయా గ్రూపుల్లో చెక్కర్లు కొట్టడం జరుగుతుంది. ఈ క్రమంలోనే గమనించిన పరకాల ఏసీపీ కిషోర్‌కుమార్ వెంటనే స్పందించి సామాజిక స్పృహతో ఆ పేదింటి విద్యార్థికి(అమ్మ నాన్న ఛారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్, ఛైర్మన్, పరకాల ఏసీపీ కిషోర్‌కుమార్ రూ. 15 వేలు విద్యార్థి వారి తల్లిదండ్రులకు అందచేసి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో చాతల్ల వేణుగోపాల్ పాల్గొన్నారు.

## నిరుపేదలకు పట్టాలు ఇవ్వాలి

**ప్రజాపక్షం / వేలేరు :** వేలేరు మండలంలోని కన్నారం గ్రామంలో వందలెకరాల భూమిని రియల్ ఎస్టేట్ వ్యాపారులు అక్రమంగాపట్టాలు చేసుకొని అమ్ముకుంటున్నారని గతంలో అధికారులకు పలుమార్లు విన్నవించుకున్నా ఫలితం లేకుండా పోయిందని ప్రస్తుతం కన్నారం గ్రామంలోని ఎస్‌సి,ఎస్‌టీ,బిసిలు బీడు భూములను గత నాలుగు సంవత్సరాలుగా సాగుచేసుకుని కుటుంబ సభ్యులతో జీవనాన్ని గడుతున్నవారికి పట్టాలు ఇవ్వాలని బుధవారం వేలేరు మండలతహశీల్దార్‌కు హెచ్ కోమి కి వినతిపత్రం సమర్పించడం జరిగింది కార్యక్రమంలో గ్రామీణపేదల సంఘం కమిటీ సభ్యులు కా,మొగిళిచెర్ల వీరస్వామి,కా,పొన్నాల సమ్మయ్య,కా,మార్క వెంకటయ్య,రవిందర్,కాశబోయిన ఎల్లయ్య,కోల్ల సాగర్,సుంకరయ రాజు,శాంత,సరిత తదితరులు పాల్గొన్నారు.

## కల్యాణలక్ష్మీ చెక్కులు పంపిణీ

**ప్రజాపక్షం / వేలేరు :** వేలేరుమండలంలోని ఎర్రబెల్లి,కన్నారం గ్రామాలలో బుధవారం వేలేరు మండలతహశీల్దార్ కోమి ఆదేశాల మేరకు ఆర్ఐ సమ్మయ్య ఆధ్వర్యంలో ఎర్రబెల్లిలో 08 కన్నారంలో 05 కళ్యాణలక్ష్మీ చెక్కులు పంపిణీచేశారు కార్యక్రమంలో ఆర్ఐ సమ్మయ్య,రికార్డ్అసిస్టెంట్ బొంకూరి రవిందర్,నర్సిహులు,వైస్ ఎంపిపిమాడుగుల ఎజ్రా, ఎంపిటిసిలు విజయలక్ష్మి, సిహెచ్ బుచ్చమ్మ, గ్రామ శాఖఅధ్యక్షుడు ముద్దసాని శ్రావన్, గజ్జెల సురేష్, గూడ యాదగిరి, తకీల్‌పాషా, సదానందం, సంపత్‌కుమార్, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## దొంగతనం కేసులో నలుగురు మహిళలు అరెస్ట్




**ప్రజాపక్షం/పాలకుర్తి:** ఈనెల 1వ తేదీన మండల కేంద్రంలోని రజనికర్ జ్యువెలరీ వర్క్‌షాపు, షాబుజీ జువెలరీ షాపులో దొంగతనం చేసిన కేసులో నలుగురు మహిళలను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు పాలకుర్తి సీఐ మహేందర్‌రెడ్డి తెలిపారు. బుధవారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లోవిలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంలోని రజనికర్ జ్యువెటరీ వర్క్‌షాపు, షాబుజీ జువెలరీ షాపులో గుర్తు తెలియని నలుగురు మహిళలు రెండు జతల వెండి కాళ్ల పట్టీలు, మరొక షాపు నుండి నాలుగు చేతి బ్రాస్లెట్లు దొంగలించారని యజమానులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేయడం జరిగిందన్నారు. సీపీ, డీసీపీల ఆదేశాల మేరకు, ఏసీపీ అంబటి నర్సయ్య, సీఐ సూచనల మేరకు ఎస్ఐ, సిబ్బందితో ఒక ప్రత్యేక టీంని ఏర్పాటు చేసి ఆధారాలను సేకరించి అక్కడ ఉన్నటువంటి సీసీ కెమెరాలను పరిశీలించి ఆధారాలు సేకరించడం జరిగిందన్నారు. మహబూబాబాద్ జిల్లాలోని నరసింహుల పేట మండలం మంగిమడుగు, ఫకీర్‌తండాలకు చెందిన భూక్య బుజ్జి, భూక్య కైలా, గుగులోతు మీరా, బూక్య అమ్ముగా గుర్తించామన్నారు. వీరందరు బంగారు షాపులు, బట్టల షాపులకు వెళ్లి కొన్నట్లుగా దృష్టి మరల్చి దొంగతనం చేయడం అలవాటుగా మారిందన్నారు. నరసింహుల పేటకు వెళ్లి అక్కడ ఉన్న మహిళలను అదుపులోకి తీసుకుని వారి దగ్గరి నుండి దొంగలించబడిన సొత్తుని స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు.

## నేడు దొడ్డి కొమురయ్య విగ్రహం ఆవిష్కరణ

**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి:** తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య విగ్రహానికి జనగామలో ఏర్పాటు చేయగా గురువారం ప్రారంభించనున్నారు. కురుమసంఘంఆధ్వర్యంలో హైదరాబాద్ రోడ్డుని కళ్లె కమాన్ వద్ద విగ్రహానికి ఏర్పాటు చేశారు. గురువారం ప్రారంభించనుండగా రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ప్రభుత్వ విప్ ఆలేరు ఎంఎల్‌ఎ బీర్ల అయిలయ్య, భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరన్‌కుమార్‌రెడ్డి, జనగామ ఎంఎల్‌ఎ పల్లా రాజేశ్వర్‌రెడ్డి, హెగ్గె మల్లేశం, కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి తదితరులు హాజరు కానున్నారు. విగ్రహ ఆవిష్కరణ అనంతరం సాయిరాం పంక్షన్ మాల్‌లో సభ జరనుందని కురుమ సంఘం అద్యక్షులు మల్లేశం తెలిపారు.

## నూతన ఎఎస్‌పిగా శివం ఉపాధ్యాయ

**ప్రజాపక్షం/ఏటూరు నాగారం :** ఏటూరు నాగారం నూతన ఏఎస్పీగా ఐపీఎస్ శివం ఉపాధ్యాయ బుధవారం పదవి బాధ్యతలు ములుగు ఓ ఎస్‌డి మహేష్ బాబాసాహెబ్ గీతే నుండి బుదవారం స్వీకరించారు. నూతన ఏఎస్‌పి పదవి బాధ్యతలు స్వీకరించడంతో ఏటూరు నాగారం సిఐ అనుముల శ్రీనివాస్, ఎస్సై ఎస్ కే తాజుద్దీన్, మంగపేట ఎస్సై టీవి అర్ సూరిలు మర్యాదపూర్వకంగా కలిసి బుకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

## ఆధిపత్యం, అసమానతలపై ఉద్యమాలు పెరగాలి




**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి :** అధిపత్యం, అసమానతలపై సామాజికోద్యమాలు పెరగాలని కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి స్కైబాల్‌బాబు అన్నారు. బుధవారం జనగామ మండలం పెంబర్తిలోని పివి గంగా గార్డెన్‌లో కెవిపిఎస్ జిల్లా స్తాయి సామాజిక శిక్షణా తరగతులు జరిగాయి. ప్రారంభ సమావేశానికి స్కైలాబ్ బాబు ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడారు. సామాజిక అసమానతలు, ఆదిపత్యం తగ్గాలంటే భూ పంపిణీ జరగాలన్నారు. ప్రభుత్వం జనాబా ప్రాతిపధికన బడ్జెట్‌లో నిధులు కేటాయించాలని, నేడు రియల్ ఎస్టేట్, ఫాంహౌస్‌ల పేరుతో వేలాది ఎకరాల భూమి అభివృద్ధికి నోచుకోవడం లేదన్నారు. సాము భూములు నిరుపయోగం మారుతున్నాయని, ఉత్పాదకత తగ్గుతుందన్రాను. కులం, మతం పేరుతో ఇంకా దాడులు జరుగుతున్నాయని, అసమానతలు సృష్టిస్తూ ఆదిపత్యం ప్రదర్శించే విధంగా చేయడం బిజెపి రాజకీయ విధానంలో ఒక బాగంగా ఉందన్నారు. కుల, మతాలకు అతీతంగా దేశ సమైక్యత, సమగ్రత కోసం పనిచేసే వారిని ప్రజలు ఆదరించాలన్నారు. బ్యాక్‌లాగ్ పోస్టులు భర్తి చేయాలని డిమాండ్ చేశారు. పల్లెర్ల లలిత అధ్యక్షత వహించగా కెవిపిఎస్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు తూటి దేవదానం, బొట్ల శేఖర్, మత్స్యకార్మిక సంఘం నాయకులు పంపర మల్లేశం, కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు గడ్డం యాదగిరి, మారపాక రమేష్, మంద మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## పదవులు కాదు శాశ్వతం..పనులే శాశ్వతం

**ప్రజాపక్షం/చిట్యాల/టేకుమట్ల/మొగుళ్ళపల్లి/రేగొండ/గణపురం:** ప్రజాప్రతినిధులకు పదవులు ఎప్పుడూ కూడా శాశ్వతం కాదని, చేసిన అభివృద్ధి పనులే శాశ్వతంగా ఉంటాయని భూపాలపల్లి ఎంఎల్‌ఎ గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. బుధవారం చిట్యాల, మొగుళ్ళపల్లి, రేగొండ, గణపురంమండలాల్లోని స్థానిక ఎంపీడీవో కార్యాలయాలల్లో నిర్వహించిన మండల సర్వ సభ్య సమావేశాలు, ఎంపిటిసిల పదవి కాలం ముగియడంతో ఎంపీటీసీలకు ఆత్మీయ వీడ్కోలు సమావేశాలల్లో ముఖ్య అతిథిగా ఎంఎల్‌ఎ జీఎస్‌ఆర్ పాల్గొనగా జీఎస్‌ఆర్ కు పలువురు పూల బొకే ఇచ్చి ఘన స్వాగతం పలికారు. రేగొండ మండల కేంద్రంలోని రైతు వేదిక అవరణంలో మొక్కను నాటి, నీరు పోశారు. అనంతరంఆయా మండలాల్లోని సమావేశాలల్లో ఆయన మాట్లాడుతూ నాయకులకు పదవులు ఎప్పుడూ కూడా శాశ్వతం కాదని, చేసిన అభివృద్ధి పనులే శాశ్వతంగా నిలిచి ఉంటాయన్నారు. స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు ఐదేళ్ల పాటు తమ తమ గ్రామాలల్లో కష్టపడి ప్రజలకు సేవలందించారని ప్రశంసించారు. సర్పంచులతో కలిసి ఎంపీటీసీలు సమన్వయంతో పనిచేశారని అన్నారు.పదవుల్లోఉన్నప్పుడుఆగ్రామానికి ఎన్ని మంచిపనులు చేశామనేది శాశ్వతంగాఉంటుందని అన్నారు.

## చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు

**ప్రజాపక్షం/ఏటూరు నాగారం:** మారుమూల ఏజెన్సీ అడవి గ్రామీణ ప్రాంతాలలో జీవనం సాగిస్తున్న గొత్తి కోయ ప్రజలు ప్రశాంత వాతావరణంలో జీవనం గడపాలని చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చూస్తూ ఊరుకునేది లేదని చర్యలు తీసుకుంటామని ఏటూరు నాగారం అనుముల శ్రీనివాస్, ఎస్సై ఎస్కే తాజుద్దీన్ అన్నారు. మండలంలోని పూల కొమ్మ గొత్తి కోయగూడెం చల్పక అల్లవారి గణపురం గ్రామాన్ని బుధవారం పోలీస్ సిబ్బందితో కలిసి సందర్శించారు. గొత్తి కోయిలను సమావేశపరిచి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, అడవి ప్రాంతాలలోని గ్రామాలు గూడాలకు వచ్చే అపరిచిత వ్యక్తులకు ఆశ్రయం కల్పించవద్దని అన్నారు. కొత్త వ్యక్తులు వస్తే సమాచారం అందించాలని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తప్పవని, అడవులను నాశనం చేయకూడదని, వన్యప్రాణులను వేటాడకూడదని హెచ్చరించారు. వర్షాకాలంలో వరదలు సంభవిస్తే తగిన చర్యలు తీసుకోవాలని తగు జాగ్రత్తల పై అవగాహన కల్పించారు. గూడెంలో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తమ పిల్లలను విద్యకు దూరంగా ఉంచకుండా పాఠశాలలలో చేర్పించాలని పిల్లలు చదువుకోవడం ద్వారా తమ చీకటి బ్రతుకులలో వెలుగు వస్తుందని అన్నారు. గూడెంలో ప్రజల ఆరోగ్య పరిస్థితి గర్భిణీ స్త్రీలు బాలింతలు వృద్ధుల సమాచారాన్ని తెలుసుకున్నారు. వర్షాకాలంలో వాగులు పొంగినప్పుడు సురక్షిత ప్రాంతాల్లో ఉండాలని అన్నారు. పోలీస్ శాఖ ఎప్పుడు ప్రజారక్షణ ధ్యేయంగా ప్రజా సంక్షేమం కోసం నిరంతరం పనిచేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సివిల్స్ సిఆర్పిఎఫ్ పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

## పోలీసుల సేవలు అభినందనీయం

**ప్రజాపక్షం/ఏటూరు నాగారం:** మండలంలోని చిన్న బోయినపల్లి జాతీయ రహదారిపై రాత్రి ఈదురు గాలులు వర్షంలో విరిగిపడిన భారీ వృక్షం దీంతో రోడ్డుకు అడ్డంగా రోడ్డుపై భారీగా వాహనాలు నిలిచిపోవడం జరిగింది. ఎక్కడికక్కడే ట్రాఫిక్ అంతర్యం ఏర్పడి వాహనాలు నిలిచిపోయాయి. దీంతో సమాచారం తెలుసుకున్న స్థానిక ఎస్సై తాజుద్దీన్ తమ పోలీస్ సిబ్బందితో హుటా హుటిన సంఘటన స్థలానికి చేరుకున్నారు. రాత్రి సమయంలో వర్షమును సైతం లెక్కచేయకుండా వర్షంలో తడుస్తూ రోడ్డుపై పడిన భారీ వృక్షమును గంటల తరబడి శ్రమించి ఎస్సై తాజుద్దీన్, జెసిబి సాయంతో తొలగించడం జరిగింది. దీంతో స్థానిక పోలీస్ సిబ్బంది సేవలు అభినందనీయం అంటూ గ్రామ ప్రజలు. ప్రయాణికులు పోలీసుల సేవలను కొనియాడుతున్నారు. రాత్రి 11:30 గంటల కు ట్రాఫిక్ ను దగ్గరుండి క్లియర్ చేయించిన ఏటూరు నాగారం ఎస్ ఐ పోలీసులు సిబ్బంది నీ పలువురు అభినందిస్తూ వారి సేవలకు సెల్యూట్ చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై తాజుద్దీన్ సివిల్, సిఆర్పిఎఫ్ పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాసేవలో ముందుండాలి

**ప్రజాపక్షం/టేకుమట్ల :** పదవులు ఉన్నా లేకున్నా ప్రజాసేవాలో ముందుండాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు.బుధవారం ్ధవారం మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యలయంలో ఎంపిపి రెడ్డి మల్లారెడ్డి అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు.అనంతరం మండల పరిషత్ సభ్యుల పదవీకాలం ముగిస్తున్నా సందర్భంగా ఆత్మీయ సన్మాన కార్యక్రమం మండలంలోని గార్డెన్ లో నిర్వహించారు.ఈ సన్మాన కర్యాక్రమానికి ముఖ్య అతిధిగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు హజరైయ్యారు.ఎంపిపి రెడ్డి మల్లారెడ్డి,జెడ్పిటిసి పులి తిరుపతిరెడ్డి,ఎంపిటిసిలను ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు శాలువాలో సత్కరించారు.ఈ సందర్బంగా ఆయాన మాట్లాడుతూ తాను సర్పంచ్ గా చేశానని తరువాత జెడ్పిటిసిగా పని చేశానని కొన్ని సంవత్సారాలు పదవి లేకున్నా ప్రజల మధ్యలో ఉండి వారి కష్ట సుఖాల్లో పాలుపంచుకోని సేవా చేశానని ప్రస్తుతం నియోజకవర్గ ఎమ్మెల్యేగా ఉన్నానని అన్నారు. నేను నియెజకవర్గానికి పాలకున్ని కాదు సేవాకుడిని అని తెలిపారు.మండలంలో ఎంపిపి,జెడ్పిటిసి,ఎంపిటిసిలు మండల అభివృద్ధికి ముందున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి ఐలయ్య యాదవ్,ఎంపిటిసిలు ఆది సునిత రఘు,గంధం వజ్రమ్మ సారయ్య,ఎనుగు తిరుమల లచ్చిరెడ్డి,సంగి రవి,వెంకటేశ్వర్ రెడ్డి,సంపత్‌రరావు,అధికారులు మాజీ సర్పంచ్‌లు,ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గోన్నారు.

## కంటి పరీక్షలకు అపూర్వ స్పందన



**ప్రజాపక్షం/గణపురం:** బుధవారం గణపురం మేజర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని పంచాయతీ కార్యదర్శి ఉమ్మల విజేందర్ ప్రారంభించారు. అమృత వర్షిని అక్షర స్వచ్ఛంద సేవ సొసైటీ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కంటి వైద్య శిబిరానికి ప్రజలు భారీ సంఖ్యలో హాజరయ్యారు.

## మనోహరాబాద్ ఎస్ఐకి సన్మానం

**ప్రజాపక్షం/మనోహరాబాద్:** నూతనంగా పదవి బాధ్యతలుస్వీకరించిన మనోహరాబాద్ సబ్ ఇన్స్పెక్టర్ సుభాష్‌గౌడ్‌ను మండల మైనారిటీ అధ్యక్షులు,సొసైటీ డైరెక్టర్ జావిద్ పాషా బుధవారం సత్కరించారు. మైనారిటీ అధ్యక్షులు జావిద్ పాషా మాట్లాడుతూ మనోహరాబాద్ మండల్‌లో నేరాలు అరికట్టడం కోసం ప్రజా ప్రతినిధుల సహకారం పోలీసులకు ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు. అనునిత్యం అందుబాటులో ఉంటామన్నారు.

## కొట్టుకుపోయిన కొండాయిరోడ్డు .. నిలిచిన రవాణా



**ప్రజాపక్షం/ఏటూర్‌నాగారం:** మండలంలోని కొండాయి గ్రామానికి మేడారం జాతర సమయంలో 22 లక్షల రూపాయలు వెచ్చించి అధికారులు తాత్కాలికంగా ఏర్పాటుచేసిన కొండాయి రోడ్డు మంగళవారం రాత్రి కురిసిన వర్షానికి తాత్కాలిక రోడ్డు కొట్టుకుపోయి జంపన్న వాగులో కలిసిపోయింది. గత జులై నెలలో జంపన్న వాగు ఉప్పొంగడంతో కొండాయి గ్రామానికి చెందిన 8 మంది మృత్యువాత పడ్డారు. బ్రిడ్జి వాగులో కొట్టుకుపోయి కుప్ప కూలింది. గ్రామాలకు రవాణా నిలిచిపోయింది. జాతర సమయంలో రోడ్డు ఏర్పాటుకు నిధులు కేటాయించి నాణ్యతతో రోడ్డు నిర్మాణం చేపట్టాలని అధికారులు ఆదేశించినప్పటికీ. సదురు కాంట్రాక్టర్ నాసిరకంగా పనులు చేపట్టడంతో కొద్దిపాటి వర్షానికే రోడ్డు కొట్టుకుపోయిందని గ్రామస్తులు వాపోతున్నారు. కొండాయి బ్రిడ్జి తాత్కాలికంగా ఐరన్ బ్రిడ్జి పనులు నత్తన ఆడుతున్న సాగుతున్నాయి. రోడ్డు కొట్టుకపోవడంతో మల్యాల కొండాయి. ఐలాపూర్ గోవిందరాజ్ కాలనీ గ్రామాలకు రవాణా నిలిచిపోయింది.

## ప్రజా ప్రతినిధులకు పదవీ విరమణ ఉండదు

**ప్రజాపక్షం/గణపురం :** ప్రజా ప్రతినిధులకు పదవి విరమణ ఉండదని నిరంతరం ప్రజలకు సేవ చేసుకుంటూ ఉండాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. బుధవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ కావాటి రజిత రవీందర్ అధ్యక్షతన మండల ఎంపీటీసీలకు ఆత్మీయ వీడ్కోలు సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే జిఎస్ఆర్ మాట్లాడుతూ, ఇప్పుడు పదవిలో ఉన్న ప్రజాప్రతినిధులు నిరంతరం ప్రజా సేవలో ఉండాలన్నారు. భవిష్యత్తులో ఎంపీటీసీలుగా ఉన్న వారు ఎంపీపీ గానో జడ్పిటిసి గానో ఇతరాత్ర ప్రజాప్రతినిధలుగా అయ్యే అవకాశం ఉందన్నారు. తాను సర్పంచ్ గా జడ్పిటిసిగా పనిచేసి ప్రజల మధ్యలోనే ఉంటూ ప్రజాసేవ చేశానని అందుకు నాకు ప్రజలు ఎమ్మెల్యేగా బాధ్యతలు అప్పగించారన్నారు. ఎన్నో సంవత్సరాలు పదవి లేకుండా ఖాళీగా ఉన్నానని ప్రస్తుతం ఎమ్మెల్యేగా ప్రజలు గెలిపించాలన్నారు. మీరు కూడా ప్రజల మధ్యలో ఉంటూ ప్రజాసేవ చేయాలన్నారు. భూపాలపల్లి నియోజకవర్గానికి ఎన్నో నిధులు మంజూరు చేశానని ఆ పనులను ఇప్పుడున్న నాయకులు చేయించుకోవాలన్నారు. అధికారులతో స్నేహం చేస్తూ మంజూరైన నిధులతో పనులు చేసి గ్రామాలను అభివృద్ధి చేయాలన్నారు. ప్రస్తుత మాజీ ప్రజాప్రతినిధులు నిరుత్సాహం చెందకుండా ప్రజా ప్రతినిధులు లాగానే ఆఫీసుల చుట్టూ తిరిగి గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలన్నారు. అనంతరం ఎంపీపీ ఎంపీటీసీలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో భాస్కర్, ఇంచార్జ్ తహసిల్దార్ భాస్కర్, వైస్ ఎంపీపీ అశోక్, సొసైటీ చైర్మన్ కన్నెబోయిన కుమార్ యాదవ్, ఎంపీటీసీలు మోటాపోతుల శివశంకర్ గౌడ్, మంద అశోక్ రెడ్డి, సుధర్మ మలహాల్రావు, సరస్వతి శ్రీనివాస్,లావణ్య, భవిత సుధాకర్, కోఆప్షన్ సభ్యుడు చోటే మియా, కాలియా సాగర్, ప్రజా ప్రతినిధులు అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విపత్తులపై అప్రమత్తంగా ఉండాలి



**ప్రజాపక్షం/ఏటూరు నాగారం:** వర్షాకాలంలో వరదలు విపత్తులపై అప్రమత్తంగా ఉండి ముందస్తుగా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఏటూర్ నాగారం. మండల కేంద్రంలో నీ రైతు వేదికలో బుధవారం నేషనల్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ 10వ బెటాలియన్ వారి పరిధిలో డిగ్రీ కాలేజ్ గవర్నమెంట్ జూనియర్ కాలేజీ, గురుకుల జూనియర్ కళాశాల గర్ల్స్ ఆర్టిఐ విద్యార్థులకు విపత్తుల సంభవించినప్పుడు కోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఇట్టి కార్యక్రమంలో నేషనల్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ టీమ్ ఇన్స్పెక్టర్ భూపేంద్ర కుమార్, ఎస్సై నరేందర్ సింగ్, 10వ బెటాలియన్ టీం.ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ సింగ్ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ భవద్గీత ఆధ్యాపకులు ఎన్ఎస్ఎస్ విద్యార్థులు ట్రైబల్ హెల్పర్ జూనియర్ కళాశాల గర్ల్స్ ప్రిన్సిపల్ వసంత, అరుణ హౌస్ మేడం స్వప్న, డిప్యూటీ తాసిల్దార్ ఆర్ రాజేశ్వరరావు, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ సిహెచ్ కిరణ్ కుమార్, జూనియర్ అసిస్టెంట్ జి శంకర్, జూనియర్ అసిస్టెంట్జె నాగేశ్వర రావు, రికార్డు అసిస్టెంట్ గంగాధర్, ఈసం లక్ష్మి, మానస పాల్గొనడం జరిగింది.

## అధికారం లేదని..ఊరుకోకూడదు

ప్రజాపక్షం/నిజాంపేట్: నిజాంపేట మండల కేంద్రంలో మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి రాజిరెడ్డి ఆధ్వర్యంలో ఎంపీపీ ఎంపీటీసీల ఆత్మీయ వీడ్కోల సమావేశం మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ సిద్ధరాములు మాట్లాడుతూ రాజకీయాలు నేడు ప్రజాస్వామ్యానికి విరుద్ధంగా కొనసాగుతున్నాయని రిజర్వేషన్ ఈ విధముగానే కలిసి వచ్చి రాబోవు రోజుల్లో ఉన్నత పదవులు చేపట్టి ప్రజాక్షేత్రంలో ముందుకు వెళ్లాలని అన్నారు. అధికారం లేదని ఊరుకోకూడదని ప్రజా సమస్యలను నిరంతరం తెలుసుకొని వారి సమస్యలను పరిష్కరించాలని ముందుండాలని అన్నారు. మండల పరిధిలో 14 గ్రామ పంచాయతీల గాను కార్యదర్శులు మండల అధికారుల సమన్వయంతో అభివృద్ధికి తోడ్పడ్డామని అన్నారు. ఎంపిటిసిల, ప్రజల, అధికారులు సహకారంతో ఐదు సంవత్సరాల కాలం పూర్తి చేసుకొని ఆత్మీయ వీడ్కోలు సమావేశం జరగడం ఆనందంగా ఉందని అన్నారు. ఐదు సంవత్సరాల కాలంలో వచ్చిన నిధుల్లో 14 గ్రామాలకు ఖర్చు చేయడం జరిగింది అన్నారు. రాబోవు రోజుల్లో ఉన్నతమైన పదవుల్లో కొనసాగుతామని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఇందిరా కొండల్ రెడ్డి, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు బాల్ రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు ఎండి గౌస్,ఎంపీటీసీ లహరి కృష్ణారెడ్డి, భాగ్యమ్మ సిద్ధరాములు, లలిత రవి, రాజురెడ్డి, సురేష్, ఏఈ పిఆర్ శరత్, ఆర్డబ్ల్యూఎస్ బిక్షపతి, ఆయా గ్రామాల కార్యదర్శిలు, వివిధ హోదాల్లో ఉన్న అధికారులు ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## బాసర ఐటీలో కోహెడ విద్యార్థుల ప్రతిభ

ప్రజాపక్షం/కోహెడ: సిద్దిపేట జిల్లా కోహెడ మండలం శనిగరం జడ్పీహెచ్ఎస్ పాఠశాల విద్యార్థులు బాసర ట్రిబుల్ ఐటిలో ప్రతిభ సాధించారు.శనిగరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఆరుగురు విద్యార్థులు మడప శ్రావణి, ఆరెపల్లి స్ఫూర్తి, బండి శృతి, కొంపెల్లి నందిని, ఠాకూర్ స్నేహ బాయ్, గుమ్మడి శ్రీనిధిలను ప్రధానోపాధ్యాయురాలు ఎం సరళ, ఉపాధ్యాయులు, తాజా మాజీ సర్పంచ్ కర్ర జయశ్రీ, జడ్పీటీసీ నాగరాజు శ్యామల, కర్ర శ్రీహరి, ఎంపీటీసీ కొంపెల్లి స్వప్న శశిధర్, ఏఏపీసీ చైర్మన్ బోనాల లావణ్య తదితరులు అభినందించారు.

## డిగ్రీ కళాశాలలో అడ్మిషన్లకు దరఖాస్తు చేసుకోవాలి

ప్రజాపక్షం/తొర్రూరు రూరల్ : మహాత్మా జ్యోతిబా పూలే వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల డిగ్రీ కళాశాలలో ఈవిద్యా సంవత్సరం ప్రథమ సంవత్సరానికి అడ్మిషన్ల కోసం దరఖాస్తులు చేసుకోవాలని ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ. హరిప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగా హరిప్రసాద్ మాట్లాడుతూ తొర్రూరు మండలంలోని నాంచారి మడూరు సమీపంలోని పాత నవోదయ పాఠశాల ఆవరణంలో ఉన్న మహాత్మ జ్యోతిబా పూలే డిగ్రీ కళాశాలలో 202425 సంవత్సరానికి గాను ఖాళీగా ఉన్న ప్రథమ సంవత్సరం సీట్లను భర్తీ చేయనున్నట్లు తెలిపారు. ఆసక్తి గల విద్యార్థులు ఈనెల 8లోపు దరఖాస్తు చేసుకోవాలని ఆయన కోరారు. పూర్తి సమాచారం కోసం సంప్రదించాలని తెలిపారు.

# ఎంపిటిసిల సేవలు మరువలేనివి



ప్రజాపక్షం/వెల్దుర్తి: మండల అభివృద్ధికి ఎంపీటీసీలు ఎంతో కృషి చేశారని, వారు చేసిన సేవలు మరువలేనివని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి,నర్సాపూర్ నియోజకవర్గ ఇంచార్జి ఆవుల రాజిరెడ్డి, నర్సాపూర్ మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి అన్నారు. బుధవారం ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీటీసీలకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడారు. గ్రామాల అభివృద్ధికి ఎంపీటీసీలు చేసిన సేవలు ఎంతో అభినందనీయమని వారు అన్నారు. ఎంపీటీసీ పదవీ విరమణ కాదని, ప్రజలకు సేవ చేయడమే లక్ష్యంగా ముందు సాగాలని వారు కోరారు. ఎంపీపీ స్వరూప నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ.. ఐదు సంవత్సరాల కాలంలో మండలంను అభివృద్ధి దశలో తీసుకుపోవడం జరిగిందని అందుకు కృషి చేసిన ఎంపీటీసీలకు, సర్పంచ్‌లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. డీసీసీ అధ్యక్షుడు అంజనేయులుగౌడ్, నాయకులు సుహాసినిరెడ్డి, రవీందర్‌రెడ్డి, వెల్దుర్తి మండల పార్టీ అధ్యక్షుడు మహేష్‌రెడ్డి, నాయకులు, ఎంపీటీసీ, మాజీ సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

# పలు అభివృద్ధి పనులు ప్రారంభం



ప్రజాపక్షం/మనోహరాబాద్: మండలంలోని గౌతోజిగూడ గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి, జడ్పీ చైర్ పర్సన్ హేమలత శేఖర్‌గౌడ్ శంకుస్థాపన చేసినట్లు మాజీ ఉప సర్పంచ్ల ఫోరం జిల్లా అధ్యక్షులు పంచమి రేణు కుమార్ తెలిపారు. గ్రామ అభివృద్ధి కొరకు 10 లక్షల రూపాయలు జిల్లా పరిషత్ నిధులతో బుధవారం స్థానిక నాయకులతో కలిసి వారు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణపు పనులను ప్రారంభించారు. అనంతరం గడిచిన ఐదు సంవత్సరాల కాలంలో గ్రామాల అభివృద్ధి కొరకు ప్రజలకు ఉపయోగపడే ఎన్నో కార్యక్రమాలు చేపట్టిన ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి, జడ్పీ చైర్ పర్సన్ హేమలత శేఖర్ గౌడ్ లతో పాటు మండలంలోని పలు గ్రామాల మాజీ సర్పంచులకు, ఉప సర్పంచ్లకు, ఎంపీటీసీలకు మాజీ ఉప సర్పంచుల ఫోరం జిల్లా అధ్యక్షులు పంచమి రేణు కుమార్ శాలువాలతో ఘనంగా సత్కరించి, షీల్డ్ లను బహుమతిగా అందజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటిసి పబ్బా మహేష్ గుప్తా, ఎంపీపీ హరికృష్ణ, మాజీ సర్పంచులు బొడ్డు వెంకటేశ్వర్లు, పూల అర్జున్, మాధవరెడ్డి, మాజీ ఉప సర్పంచ్ మహేందర్ గౌడ్, ఆత్మ కమిటీ డైరెక్టర్ బిక్షపతి, గ్రామ పంచాయతీ కార్యదర్శి, గ్రామస్తులు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

# సేవా కార్యక్రమాల్లో రెడ్‌క్రాస్ ముందంజ



ప్రజాపక్షం/మెదక్ ప్రతినిధి : సామాజిక సేవా కార్యక్రమాల్లో రెడ్ క్రాస్ ముందంజలో ఉందని, రాష్ట్రం లో మూడు ఆసుపత్రులు, రక్తనిధి కేంద్రాలు ఉన్నాయని, రాష్ట్రంలో 57 మంది రెడ్ క్రాస్ సభ్యులు పనిచేస్తున్నారని రెడ్ క్రాస్ రాష్ట్ర చైర్మన్ అజయ్ మిశ్రా తెలిపారు. బుధవారం సమీకృత జిల్లా కలెక్టర్ కార్యాలయంలో రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర చైర్మన్ అజయ్ మిశ్రా, సభ్యులు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తో సమావేశం అయ్యారు. రెడ్ క్రాస్ కార్యకలాపాలపై, రెడ్ క్రాస్ చైర్మన్ జిల్లా కలెక్టర్ తో చర్చించారు. ఈ సందర్భంగా రెడ్ క్రాస్ సంస్థ రాష్ట్ర చైర్మన్ అజయ్ మిశ్రా మాట్లాడుతూ, సేవా కార్యక్రమాల్లో రెడ్ క్రాస్ సంస్థ ముందు వరసలో దూసుకుపోతుందని ప్రస్తుతము 57 వేల సభ్యులున్న రెడ్ క్రాస్ బీద కుటుంబాలకు ఆర్థిక సహాయము అందిస్తుందన్నారు. జిల్లా కమిటి తో ప్రత్యేక సమావేశమై భవిష్యత్తులో చేపట్టాల్సిన సేవా కార్య క్రమాల పైన విస్తృత చర్చ జరిపారు. ఉచిత వైద్య సదుపాయం పై ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో మూడు ఆసుపత్రులు, 8 రక్తనిధి కేంద్రాలు, 157 సిబ్బంది తో నడుస్తున్నాయని అన్నారు. తల సేమియా రోగులకు ఆరోగ్యశ్రీ రెడ్ క్రాస్ ఉచిత పరీక్షలు మందులను అందజేయటమే కాక భోజన వసతి కల్పిస్తున్నామన్నారు.ప్రభుత్వ పరంగా కొంత ఆర్థిక సాయం అందుతున్న మరింతగా నిధులు సమకూరుస్తే ఆసుపత్రుల సంఖ్య పెంచి బీద రోగులకు మరింత వైద్యం ఉచితంగా అందుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా చైర్మన్ లైన్స్ డాక్టర్ ఏలేటి రాజశేఖర్ రెడ్డి, రాష్ట్ర మేనేజ్మెంట్ సభ్యులు సింగం శ్రీనివాస్ రావు, యాదగిరి, డిజి శ్రీనివాస్ శర్మ, కైలాసం, దామోదర్ రావు, మద్దెల సత్యనారాయణ, శేష చారి, ప్రభు రెడ్డి సుజాత, భాగ్యరేఖ తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగులను అండగా ఉంటాం..

ప్రజాపక్షం/శివ్వంపేట:నిరుద్యోగ యువతకు అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చకుండ సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం కాలయాపన చేస్తోందని బీజేవైఎం మండల అధ్యక్షులు బల్కంపేట భాస్కర్ అన్నారు. నిరుద్యోగుల సమస్యలను, వారికి ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలనీ డిమాండ్ చేస్తూ బీజేవైఎం ఆధ్వర్యంలో తహసీల్దార్ శ్రీనివాస్ చారికి బుధవారం వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా బల్కంపేట భాస్కర్ మాట్లాడుతూ నీళ్లు, నిధులు, నియామకాలలో తెలంగాణ ప్రజలు తీవ్రంగా నష్టపోతున్నారనే నినాదంపై నూతనంగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో నాటి నుండి నేటి వరకు కూడ ఎలాంటి ఉద్యోగ నియామకాలు చేపట్టకపోవడం యావత్ తెలంగాణ ఉద్యోగులను మోసం చేయడమేనని ఆయన మండిపడ్డారు. ప్రభుత్వ మోసాలను ఎప్పటికప్పుడు ఎండగడుతూ ఎన్నో ఏండ్లుగా నిరుద్యోగుల తరుపున బీజేవైఎం పోరాటాలు చేస్తూనే ఉందని ఆయన గుర్తు చేశారు. బీజేవైఎం ఎన్ని పోరాటాలు చేసిన గాని ప్రభుత్వం మాత్రం నిరుద్యోగుల సమస్యలపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. నిరుద్యోగులకు అన్యాయం జరుగుతున్న జీఓ 46ను వెంటనే రద్దు చేయాలని కోరారు.

## చల్మెడ ప్రజలకు రుణపడి ఉంటా



ప్రజాపక్షం/నిజాంపేట్: నిజాంపేట మండలం చల్మెడ గ్రామానికి చెందిన నంద్యాల బాల్‌రెడ్డి ఎంపీటీసీగా ఐదు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా నన్ను గెలిపించిన చల్మెడ గ్రామ ప్రజలకు అన్న తమ్ముళ్లకు తల్లి తండ్రి అక్క చెల్లెళ్లకు యువకులకు పేరు పేరున ధన్యవాదములు నన్ను నమ్మి ఎంపీటీసీ గా టీఆరెస్ పార్టీ టిక్కెట్ ఇచ్చినందుకు మాజీ ఎమ్మెల్యే టీఆరెస్ పార్టీ మెదక్ జిల్లా అధ్యక్షురాలు పద్మాదేవేందర్ రెడ్డి మాజీ ఇఫ్కో డైరెక్టర్ దేవేందర్ రెడ్డి నాకు టికెట్ ఇప్పించిన మాజీ ఎంపీటీసీ భాస్కర్ రావు నిజాంపేట్ మండల ప్రజలకు నాయకులకు ధన్యవాదములు తెలిపారు. 1995లో నందిగామ సొసైటీ డైరెక్టర్‌గా 20 14లో రామాయంపేట సొసైటీ డైరెక్టర్ గా 2019 లో చల్మెడ గ్రామ ఎంపీటీసీ గా నాపై నమ్మకం ఉంచి గెలిపించారు. తను కూడ గ్రామ ప్రజలతో మమేకమై గత పది సంవత్సరాలుగా సొసైటీ విషయం లో లోన్లు కానీ వడ్ల కొనుగోలు సెంటర్ వద్ద కానీ నావాళ్ళు ని వాళ్ళు అని కాకుండా అందరికి న్యాయం జరిగేటట్టు చూశాను. ఎంపీటీసీ గా గ్రామ ప్రజలకు నాకు వీలైయినంత సహాయం కానీ పని కానీ చేశినాను నాకు సహకరించిన గ్రామ ప్రజలకు మరియొక్కసారి పేరు పేరున ధన్యవాదములు తెలుపు కుంటున్నానని అన్నారు.

## పదవిలేకున్నా ప్రజలతో ఉంటాం



ప్రజాపక్షం/పాపన్నపేట: పదవి లేకున్నా ప్రజలతో మమేకమై, పనిచేస్తామనిపాపన్నపేట ఎంపీపీ చందనా ప్రశాంత్ రెడ్డి అన్నారు. బుధవారం ఎంపీడీవో కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఎంపీటీసీల పదవి కాలం ముగిసినందున ఆత్మీయ వీడ్కోలు అభినందన సభ నిర్వహించారు. వివిధ పార్టీల నుండి మండల నాయకులు విచ్చేసి15 మంది ఎంపీటీసీ సభ్యులకు ఘనంగా సన్మానించారు. వారి సేవలను కొనియాడారు. పలువురు నాయకులు మాట్లాడుతూ, వారి చేసిన సేవలను కొనియాడారు. ఎంపీపీ చందన ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ, నాయకులను అధికారులను సమన్వయం చేస్తూ ఎన్నో సమస్యలను పరిష్కరించుకున్నామన్నారు. 28 కోట్ల రూ ర్బన్ మిల్లుతో నిధులతో మండలాన్ని ఎంతో అభివృద్ధి చేశామన్నారు. ఆన్లైన్ వ్యవస్థతో కొన్ని ఇబ్బందులు ఎదురోవడంతో అనుకున్న స్థాయిలో పింఛన్లు ఇవలేకపోయామన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ విష్ణువర్ధన్ రెడ్డి, ఏడుపాయల ఆలయ చైర్మన్ బాల గౌడ్, కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, సొసైటీ చైర్మన్లు రమేష్ గుప్తా, మల్లేశం గుప్తా, మాజీ జెడ్పీటిసి మల్లప్ప, మాజీ సర్పంచులు గురుమూర్తి గౌడ్, బాపిరెడ్డి, కో ఆప్షన్ సభ్యులు గౌస్ పాషా, మండల ఎంపీటీసీలు, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులను ఆదుకోవాలి

ప్రజాపక్షం/కొమురవెల్లి: కేంద్ర ప్రభుత్వం రైతులను ఆదుకోవాలని రైతు సంఘం జిల్లా కార్యదర్శి శెట్టిపల్లి సత్తిరెడ్డి కొమురవెల్లి తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం జూన్19న 14 పంటలకు మద్దతు ధరలను పెంచుతూ ప్రభుత్వం ప్రకటించిందని, గత ఏడాది నిర్ణయించిన ధరలు పై ఐదు నుంచి ఏడు శాతం మాత్రమే పెంచారన్నారు.వ్యవసాయ ఉత్పత్తి ఖర్చులు పెరగడం వల్ల వాటిని ప్రభుత్వం దృష్టిలో పెట్టుకొని, స్వామినాథన్ కమిషన్ సిఫారసుల ఆధారంగా రైతులకు ఖర్చులను కలిపి యాభై శాతం ధరలను ప్రకటించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.వాన కాలం పంట సంబంధించి యూరియా ఎరువులు అన్ని అందుబాటులో ఉంచాలని ముందస్తు ప్రణాళిక ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సర్వదా రైతు ముంగిళ్ల వద్ద ఉండాలని సూచించారు. అన్ని విధాలా సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి వెంకటేష్, తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బద్దిపడగ కృష్ణా రెడ్డి, నీల బిక్షపతి, సాయిలు, దయానంద్, దాసరి చక్రపాణి, శ్రవణాచారి, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూములు ఆక్రమిస్తే చర్యలు



**ప్రజాపక్షం/వర్ధన్నపేట :** ప్రభుత్వ భూములను ఆక్రమిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని ఐనవోలు మండల తహసీల్దార్ విక్రమ్ కుమార్ అన్నారు. గురువారం హన్మకొండ జిల్లా ఐనవోలు మండలంలోని రెవెన్యూ శివారులోని సర్వే నెంబర్ 1150 విస్తర్ణం ఏ 1.07గుంటలు, సర్వే నెంబర్ 1163 విస్తర్ణం ఏ 0.34 గుంటలు మొత్తం విస్తర్ణం ఏ 2.01గుంటలు రాష్ట్ర ప్రభుత్వం గతములో సోషల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ ద్వారా నివాస గృహముల కొరకు కొనుగోలు చేసినటువంటి ప్రభుత్వ భూమిలో కొందరు వ్యక్తులు ఆక్రమించుకొన్నట్లు తెలిసి వెంటనే అట్టి భూమికి హద్దులు నిర్ణయహించి, కానీలు పాతీ ఫన్సింగ్ వేయించాన్నారు. ఈ భూమి ప్రభుత్వభూమి గా బోర్డు ఏర్పాటు చేశామని తెలిపారు. ప్రభుత్వ భూమిలో ఎవరైనా ఆక్రమించిన హద్దులు తొలగించిన వారిపై చట్ట రీత్యా చర్యలు తీసుంటామని హెచ్చరించారు.

## నందనంలో రైతు భరోసా



**ప్రజాపక్షం/వర్ధన్నపేట :** నందనం రైతు సేవ సహకార సంఘం ప్రధాన కార్యాలయములో బుధవారం సంఘం అధ్యక్షులు మర్నేని రవీందర్ రావు ఆదేశానుసారం సొసైటీ ఉపఅధ్యక్షులు తక్కలపల్లి చందర్ రావ్ అధ్యక్షతన రైతు భరోసా పథకం పై రైతుల యొక్క అభిప్రాయాలు తెలుసుకొనుటకై మహాజన సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహకార అధికారి జి.నాగేశ్వర్ రావు మండల అగ్రికల్చర్ ఆఫిసర్ అడుప కవిత, డీసీసీబీ ఐనవోలు బ్రాంచ్ మేనేజర్ కె.శ్రావణ్ కుమార్, సొసైటీ డైరెక్టర్ బి.బుచ్చిరెడ్డి ఎం.చిరంజీవి, ఎం. సంపత్‌రావు, పి.రాంచంద్రయ్య, ఎం.ఎషోబు, కె.ఎలేంద్ర, సొసైటీ సీఈఓ సంపత్, సంఘం సభ్యులు, రైతులు మాజీ సర్పంచు బి శ్రీనివాస్ రావు బుర్ర రాజశేఖర్ బిర్రు కొమురస్వామి పాల్గొనడం జరిగింది. సభలో రైతులు 5 ఎకరాల వరకు రైతు బంధు ఇవ్వాలని మెజారిటీ సభ్యులు కోరడం జరిగింది. చిన్నా సన్న కారు రైతులకు ఇవ్వాలని సూచించారు.

## మొక్కలతో ప్రయోజనాలెన్నో..

**ప్రజాపక్షం/రాయపర్తి:** ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి భావి తరాలకు పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని రాగన్న గూడెం గ్రామంలో వన మహోత్సవం కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటారు.

## మహిళల రక్షణ చట్టాలపై అవగాహన ఉండాలి



**ప్రజాపక్షం/ సంగారెడ్డి ప్రతినిధిః** .జిల్లా న్యాయ సేవాదికర సంస్థ జిల్లా శిశు సంక్షేమ శాఖ అధ్వర్యంలో మహిళ సాదికారత కేంద్రం భేటీ బచావో .. బేటీ పడావో న్యాయ చట్టాల పై సంయుక్త అవగాహన కార్యక్రమం మంగళవారం సాయి రిషి వోకేషనల్ కాలేజ్ దౌల్తా బాద్ లో నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సీనియర్ జడ్జీ రమేశ్ జిల్లా బాలల పరిరక్షణ అధికారి రత్నం కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీనియర్ జడ్జీ రమేశ్ మాట్లాడుతూ సమాజంలో ఆడపిల్లలు ఏన్నో ఒడిదుడుకులు ఎదుర్కొంటున్నారని, అయినప్పటికి ఎన్నో విజయాలు సాదిస్తున్నారని మహిళలు అనుకుంటే సాదించలేనిది ఏమీ లేదని ప్రతి అమ్మాయి చదువు ద్వారా మీ లక్ష్యాలను చేధించే వరకు శ్రమించాలన్నారు. సమాజంలోని అంశాలపైన మహిళలు రక్షణ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని ప్రతి విద్యార్థికి ఎంతో మంచి భవిష్యత్తు ఉందని, సమాంజలో జరుగుతున్న అన్యాయాలను ఆరికట్టాలని సమస్యలకి ఎప్పుడు భయ పడకూడదని భవిష్యత్తులో దైర్యంగా ముందుకు వెళ్లాలన్నారు. ఏదైన న్యాయ పరమైన సమస్యలకి జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ అండగా ఉంటుందని తెలిపారు. అదే విధంగా మూడు కొత్త చట్టాలు భారతీయ న్యాయ సంహిత భారతీయ నాగరిక్ సురక్ష సంహిత ,భారతీయ సాక్ష్య అధినీయం చట్టాలను గురించి వివరించారు. జిల్లా భాలల పరిరక్షణ అధికారి రత్నం మాట్లాడుతూ 18 సంవత్సరాల లోపు బాలల అందరు కూడా పిల్లలే అని బాలల హక్కులపై అవగాహనా కలిగి ఉండాలని అలాగే బాల్య వివాహాలు బాల్య వివాహ నిషేద చట్టం గురించి తెలియచేశారు బాలల అక్రమా రవాణా మాదక ద్రవ్యాలు వంటి అంశాలపై అవగాహన కలిగి ఉండాలని బాలలకు ఏలాంటి సమస్యలు వచ్చినా 1098చైల్డ్ లైన్‌కి ఫోన్ చేయవచ్చని అన్నారు. జిల్లా మహిలా సాదికారత కేంద్రం కో ఆర్డినేటర్ పల్లవి మాట్లాడుతూ ఆడపిల్లలు తప్పని సరిగా చదువు కోవాలని ఆడపిల్లలకి చదువు అనేది అన్ని సమస్యలకి పరిష్కారం అని చదువుకున్న వారికి ఉద్యోగం తో పాటు ఎంతో గౌరవం ఉంటుందని, హెల్ప్ లైన్ నెంబర్స్ ని ఉపయోగించుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎ.ఎస్.ఐ దుర్గయ్య కళాశాల ప్రిన్సిపాల్ స్వామి జిఎస్ యాదగిరి కళాశాల సిబ్బంది, అధికారులు తదతరులు పాల్గొన్నారు.

## ధరణి, ప్రజావాణి దరఖాస్తులు ఆన్‌లైన్‌లో ఉంచండి

### జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు



**ప్రజాపక్షం/ సంగారెడ్డి ప్రతినిధిః**
ధరణి ప్రజావాణి దరఖాస్తుల పరిశీలన ప్రక్రియను వేగవంతం చేసి పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను త్వరత గతన ఆన్లైన్ ఎంట్రీ పూర్తి చేయాలనిధరణి సమస్యలను వారం లోపు పరిష్కరించాలని రెవెన్యూ అధికారులను జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరుఆదేశించారు. జిల్లాలో ఉన్న ఆర్డీవోలు ఎమ్మార్వోలతో ధరణి ప్రజావాణి అప్లికేషన్లు త్వరితగతిన పరిష్కరించాలని టెలికాన్ఫిరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ .జిల్లాలో దరఖాస్తులను క్షేత్ర స్థాయి విచారణ ,రికార్డుల పరిశీలన సంబంధిత దరఖాస్తులను ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో ఆప్ డేట్ చేస్తూ డిస్పోస్ చేయాలన్నారు. దరఖాస్తుల సత్వరం పరిశీలన కోసం అవసమైతే అదనపు బృందాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఆర్ ఎస్ ఆర్ లిమిట్ మిస్సింగ్ సర్వే నెంబర్లు ,సెక్సషన్ పిఓబి మ్యూటేషన్, మొదలగు సమస్యల పరిష్కారానికి అనుసరించాల్సిన పద్దతుపై అధికారులకు పలు సూచనలు చేశారు. కోర్టు కేసులు పిఓవి కేసులు అన్నింటని పరిష్కరించాలన్నారు. ధరణి సమస్యల పరిష్కారంలో ఏమైనా సమస్యలు తలెత్తితే వెంటనే సంప్రదింఆచలని వీలైనంత తొందరగా పెండింగ్‌లో లేకుండా చూసుకోవాలని తప్పులు చేయకుండా సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. మ్యుటేషన్ సక్సేషన్ నాలా కన్వర్డన్ ,ఖాత మెర్జింగ్ పాస్ పుస్తకలలో డేటా కరెక్షన్ టీఎం 33తదితర అంశాలకు సంబందించిన దరఖాస్తులను తహసీల్దార్లు స్వయంగా క్షేత్ర స్థాయికి వెళ్లి పరిశీలన జరపాలన్నారు. టీఎం 33 లో తిరస్కరించినవి ఉంటే వెంటనే కలెక్టరేట్ కు పంపించాలి సక్సేషన్ రికార్డులు కలెక్టరేట్ కు సంపినప్పుడు లీగల్ ఎయిడ్ సర్టిఫికెట్ జతచేసి పంపాలన్నారు. వారి కుటుంబ సభ్యులు వివరాలు తహసీల్దారులే నిర్ధారించాలని తెలిపారు. ధరణి దరఖాస్తులు పరిష్కారానికి సంబందించిన ప్రగతి గురించి రోజు వారిగా నిశిత పరిశీలన జరపాలని ఆర్డీఓ లను ఆదేశించారు. దరఖాస్తుల పరిశీలన ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. ప్రజావాణి పెండింగ్లు వివిధ శాఖలకు చెందినవి రెవెన్యూ శాఖకు చెందినవి వేగవంతంగా పరిష్కరించాలన్నారు. రవెన్యూ అదనపు కలెక్టర్ మాధురి ఆర్ డీఓలు తహసీల్దార్లు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ రైతు ప్రభుత్వం



**ప్రజాపక్షం/వర్ధన్నపేట :** రైతు ప్రభుత్వం గా కాంగ్రెస్ ప్రభుత్వం మని తెలంగాణ రాష్ట్ర టెస్కాబ్ చెర్మన్ మార్నినేని రవీందర్ రావు అన్నారు. బుధవారం వర్ధన్నపేట మండల కేంద్రంలో రైతు కేంద్ర సహకార బ్యాంకు నిర్వాహకులతో సహకార బ్యాంక్ హాలో పిఎస్ సిఎస్ చెర్మన్ రాజేష్ ఖన్నా ఆధ్వర్యంలో అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర టెస్కాబ్ చేర్మెన్ రవీందర్ రావు హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రెండు లక్షల రుణమాఫీ ఏకకాలంలో చేశారాని తెలిపారు. దేశ చరిత్రలోనే ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ అనేది కాంగ్రెస్ పార్టీ వల్లే సాధ్యమైందని స్పష్టం చేశారు. తన రాజకీయ్య ప్రస్థానం వర్ధన్నపేట నుండే ప్రారంభంమైదాన్నారు. తానకు ఐనవోలు మండలం జన్మనిస్తే వర్ధన్నపేట రాజకీయ్య జన్మనిచ్చిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమం లో మున్సిపల్ చేర్మెన్ అంగోతు అరుణ, కాగ్రెస్ పార్టీ నాయకులు బ్యాంక్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆద్యంతం ఉద్వేగ భరితం



**ప్రజాపక్షం/వర్ధన్నపేట :** వర్ధన్నపేటలో ఎంపీపీ, జడ్పిటిసి, ఎంపీటీసీల పదవీకాలం ముగియడంతో బుధవారం వర్ధన్నపేట రైతు వేదికలో ఆత్మీయ వీడ్కోలు సమావేశం నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర టెస్కాబ్ చైర్మన్ మార్నిని రవీందర్ రావు హాజరై ప్రజా ప్రజలకు వీడ్కోలు తెలిపారు. వర్ధన్నపేట ఎంపీపీ అన్నమనేని అప్పారావు, జడ్పిటిసి మార్గం బిక్షపతి లో మాట్లాడుతూ, ప్రజా ప్రతినిధులుగా గ్రామాల్లో తాము చేసిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను గుర్తు చేసుకుంటూ ప్రజాప్రతినిధులు ఒకింత ఉద్వేగానికిలోనయ్యారు. అధికారులు, ప్రజాప్రతినిధుల సమన్వయంతో వర్ధన్నపేట మండల పరిధిలోని గ్రామాల్లో మౌలిక సదుపాయాలు 100 పూర్తి చేసామని వారు స్పష్టం చేశారు. ఐదేళ్ల కాలంలో వారు కలిసి పని చేసిన మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. అధికారులను ప్రజాప్రతి నిధులను ఘనంగా సన్మానించి ఒకరికొకరు ఆత్మీయ వీడుకోలు పలికారు. ఈ సమావేశం అధ్యంతం ఉద్వేగ భరితంగా ముగిసింది. ఈ సమావేషంలోమాజీ సర్పంచులు, ఎంపీటీసీలు వర్ధన్నపేట ఎంపీడీవో వెంకటరమణ, ఎటునగరం ఎంపీడీవో రాజ్యలక్ష్మి, అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## అన్ని గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించాలి

**ప్రజాపక్షం / నర్సంపేట:** నర్సంపేట డివిజన్ పరిదిలోని ఉన్న అన్ని గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించాలని ఏఐఎఫ్‌డిఎస్ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్ను రమేష్ డిమాండ్ చేశారు. నర్సంపేట ఆర్టీసీ డిపో మేనేజర్‌కు ఏఐఎఫ్‌డిఎస్‌నాయకులు వినతి పత్రాన్ని అందించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ డివిజన్‌లోని పలు గ్రామాలకు పల్లె వెలుగు బస్సు బంద్ చేయడంతో పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు, కాలేజీలకు వెళ్లే విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. నల్లబెలి మండలంలోని ముచ్చింపుల, రంగాపురం, నందిగామ, రేలకుంట, ధర్మరావుపల్లి, లెంకాలపల్లి, బుచ్చిరెడ్డిపల్లి, చెన్నారావుపేట మండలంలోని సూర్యాపేట తండా, గొల్లబామతండా, గొల్లపల్లి, శంకర్‌తండా, జల్లి తండాలకు,నెక్కొండ మండలంలోని సూరిపల్లి, చిన్న కోర్పోలు, పంతులు తండా, లింగగిరి శివారు తండా, కాలినడకన వస్తూ పాఠశాలలకు, కాలేజీలకు వెళ్లే పరిస్థితి నెలకొందన్నారు. నాయకులు మార్త నాగరాజు, రాకేష్, సాంబారి అజయ్, అజిత్, విజయ్ ఉన్నారు.

## అభివృద్ధిలో ఎప్పడు ముందుంటాం

**ఉమ్మడి మద్దూరు మండల ప్రజా ప్రతినిధులు**

**ప్రజాపక్షం/మద్దూరు/ ధూల్మిట్ట :** ఉమ్మడి మద్దూరు, ధూల్మిట్ట మండలాల అభివృద్ధికి తాము ఎప్పుడు ముందుంటూ సేవలను కొనసాగిస్తామని, ''ముగిసింది పదవీకాలమేనని సేవాకాలం కాదు'' అని ఎంపిపి బద్దిపడగా కృష్ణారెడ్డి, జడ్పిటీసీ గిరి కొండల్‌రెడ్డితోపాటుగా నేటితో పదివి కాలం ముగిసిన ఉమ్మడి మద్దూరు, ధూల్మిట్ట మండలాల ఎంపిటీసీ సభ్యులు అన్నారు. ప్రజలే మన పవర్.. వారి సంక్షేమమే మన ధ్యేయం అని, అభివృద్ధిలో రాజకీయాలు వద్దని, ప్రజా సంక్షేమానికి అధికారులు ప్రజాప్రతినిధులతో కలిసి నడుస్తేనే సంపూర్ణ అభివృద్ధి సాధ్యం అని వారు పేర్కొన్నారు. ఉమ్మడి మద్దూరు మండల సర్వసభ్య సమావేశం బుధవారం ఎంపిపి బద్దిపడగా కృష్ణారెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి జడ్పిటీసీ గిరి కొండల్‌రెడ్డితో కలసి జనగామ ఎంఎల్ఎ పల్లా రాజేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన పాలకవర్గంకు అభినందన సన్మాన కార్యక్రమంను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ పల్లా రాజేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ... పాలకవర్గం సాధించి చేసిన అభివృద్ధిపై ప్రశంశించారు. అనంతరం ఎంపిపి బద్దిపడగా కృష్ణారెడ్డి, జడ్పిటీసీ గిరి కొండల్‌రెడ్డి మాట్లాడుతూ... రెండు మండలాలలోని ప్రజలు, వివిధ పార్టీల నాయకులసహకారంతోరాజకీయాలకు అతీతంగా ధూల్మిట్ట, మద్దూరుప్రాంతాలఅభివృద్ధి సాధ్యపడిందన్నారు. ముఖ్యంగా ధూల్మిట్ట మండల ఏర్పాటుకు సహచర సభ్యులు చేసిన సహకారంతో పాటుగా, అభివృద్దికి, స్థానికేతరుడైన తన ఎన్నికకు ధూల్మిట్ట లింగాపూర్ గ్రామ పజలుచేసిన సహకారం మరువలేనిదన్నారు.